C. To address the issue of transportation of agricultural produce of farmers, Government of India launched Kisan Rath Mobile App.

D. Through the Agriculture Infrastructure Fund, the Central Government is providing medium term loans only, for post-harvest market infrastructure.

Choose the correct answer :

(1) B and C only (2) A and B only

(3) A and C only (4) A, C and D only

భారతదేశంలో వ్యవసాయ మార్కెటింగ్‌కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఎలక్ట్రానిక్ – నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ (e-NAM) ను 2016 లో ప్రారంభించారు.

B. 'ఫార్మేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ 10,000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్' అనే కేంద్ర ప్రభుత్వ పథకాన్ని 2023 లో ప్రారంభించారు.

C. వ్యవసాయదారులకు సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సమస్యలను పరిష్కరించటానికి, భారత ప్రభుత్వం కిసాన్ రథ్ మొబైల్ యాప్‌ను ప్రారంభించింది.

D. పంట నూర్పిడి (harvest) తర్వాత అవసరమయ్యే మార్కెట్ మౌలిక వసతుల కొరకు, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మౌలిక వసతుల నిధి ద్వారా మధ్యకాలిక ఋణాలను మాత్రమే అందిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మరియు C మాత్రమే (2) A మరియు B మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) A, C మరియు D మాత్రమే

51. Consider the following Assertion (A) and Reason (R) in relation to Telangana's Overall Performance – Composite Index Score (as per Healthy States, Progressive India, Health Index Round-IV, 2019–20, prepared by the NITI Aayog ) :

*Assertion (A) :* By 2019–20, Telangana had improved its rank among larger states in relation to overall performance Composite Index Score compared with its overall performance Composite Index Score in 2018–19.

*Reason (R) :* In 2019–20, the overall performance Composite Index Score of Telangana was around 70.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).
(2) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).
(3) (A) is false, but (R) is true.
(4) (A) is true, but (R) is false.

తెలంగాణ రాష్ట్రం మొత్తం పని తీరు - మిశ్రమ సూచిక విలువకు సంబంధించిన క్రింది ధృవీకరణ (A) మరియు కారణాన్ని (R) గ్రహించుము (నీతి ఆయోగ్ రూపొందించిన, ఆరోగ్యవంతమైన రాష్ట్రాలు, పురోగామి భారత్, ఆరోగ్య సూచీ రౌండ్ – IV, 2019–20 ప్రకారం) :

*ధృవీకరణ (A) :* 2019–20 నాటికి, తెలంగాణ 2018–19 లో దాని మొత్తం పనితీరు మిశ్రమ సూచి స్కోర్‌తో పోల్చినప్పుడు మొత్తం పనితీరు మిశ్రమ సూచి స్కోర్‌కు సంబంధించి పెద్ద రాష్ట్రాలలో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంది.

*కారణం (R) :* 2019–20 లో, తెలంగాణ రాష్ట్రం మొత్తం పనితీరు మిశ్రమ సూచీ విలువ సుమారు 70.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) (A) మరియు (R) రెండూ ఒప్పు, కాని (A) కు (R) సరియైన వివరణ కాదు.
(2) (A) మరియు (R) రెండూ ఒప్పు మరియు (A) కు (R) సరియైన వివరణ.
(3) (A) తప్పు, కాని (R) ఒప్పు.
(4) (A) ఒప్పు, కాని (R) తప్పు.

52. Match the following health indicators with the value of each indicator in 2019–20 in relation to Telangana (as per Healthy States, Progressive India, Report on the Ranks of States and Union Territories, Health Index Round–IV, 2019–20, prepared by the NITI Aayog) :

| *Indicator* | *Indicator Value* |
|---|---|
| A. Neonatal Mortality Rate (NMR) | I. 96·3 |
| B. Under-Five Mortality Rate (U5MR) | II. 63·0 |
| C. Maternal Mortality Rate (MMR) | III. 47·4 |
| D. Institutional deliveries (%) | IV. 30·0 |
| | V. 19·0 |

Choose the correct answer :

(1) A-V; B-IV; C-II; D-I
(2) A-I; B-IV; C-II; D-III
(3) A-V; B-III; C-I; D-II
(4) A-IV; B-III; C-V; D-I

తెలంగాణకు సంబంధించి క్రింది ఆరోగ్య సూచికలను, 2019–20 లో ప్రతి సూచిక విలువతో జతపరచుము (నీతి ఆయోగ్ తయారు చేసిన ఆరోగ్యవంతమైన రాష్ట్రాలు – పురోగామి భారత్, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ర్యాంకుల మీద నివేదిక, ఆరోగ్య సూచీ రౌండ్ – IV, 2019–20 ప్రకారం) :

| *సూచిక* | *సూచిక విలువ* |
|---|---|
| A. నవజాత శిశు మరణాల రేటు (NMR) | I. 96·3 |
| B. ఐదు సంవత్సరాల వయస్సు కంటే తక్కువ వయస్సులో మరణాల రేటు (U5MR) | II. 63·0 |
| C. ప్రసూతి మరణాల రేటు (MMR) | III. 47·4 |
| D. సంస్థాగత ప్రసవాలు (%) | IV. 30·0 |
| | V. 19·0 |

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A-V; B-IV; C-II; D-I
(2) A-I; B-IV; C-II; D-III
(3) A-V; B-III; C-I; D-II
(4) A-IV; B-III; C-V; D-I

53. In which of the following Telangana districts was the Crop Diversification Index Value more in 2021–22 (as per Telangana Socio Economic Outlook – 2023) ?

(1) Wanaparthy (2) Vikarabad (3) Suryapet (4) Peddapalli

ఈ క్రింది తెలంగాణ జిల్లాలలో, 2021–22 లో ఏ జిల్లాలో పంట వైవిధ్యం సూచీ విలువ ఎక్కువగా ఉంది (తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం – 2023 ప్రకారం) ?

(1) వనపర్తి (2) వికారాబాద్ (3) సూర్యాపేట్ (4) పెద్దపల్లి

54. In which of the following districts was the total area cultivated under paddy crop in Telangana in 2021–22 the highest ?

(1) Suryapet (2) Yadadri Bhuvanagiri
(3) Karimnagar (4) Nizamabad

ఈ క్రింది జిల్లాలలో, 2021–22 లో తెలంగాణలో వరి పంట క్రింద ఉన్న మొత్తం సాగు విస్తీర్ణం ఏ జిల్లాలో అధికంగా ఉంది ?

(1) సూర్యాపేట్ (2) యాదాద్రి భువనగిరి
(3) కరీంనగర్ (4) నిజామాబాద్

55. Which of the following statements is/are true in relation to the agriculture and allied sectors in Telangana (Telangana Economy, Government of Telangana, Provisional Estimates 2023) ?

A. Between 2021–22 and 2022–23, the agriculture and allied sectors achieved more than fifteen percent year-on-year growth rate in their gross state value added (at current prices).
B. The gross state value added (at current prices) growth rate of agriculture and allied sectors was around 18% in 2021–22.

Choose the correct answer :

(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B

తెలంగాణలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు (తెలంగాణ ఎకానమి, తెలంగాణ ప్రభుత్వం, తాత్కాలిక అంచనాలు, 2023 ప్రకారం) ?

A. 2021–22 మరియు 2022–23 మధ్య, వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు ఒక్కొక్క సంవత్సరానికి, స్థూల రాష్ట్ర విలువ మదింపులో (ప్రస్తుత ధరలలో) పదిహేను శాతం కంటే ఎక్కువ వృద్ధిని సాధించాయి.
B. 2021–22 లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల స్థూల రాష్ట్ర విలువ మదింపు (ప్రస్తుత ధరలలో) వృద్ధి రేటు సుమారు 18% గా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

56. Which of the following statements is/are correct with regard to the Rythu Bima scheme that was introduced in 2018 by the Telangana Government ?

A. The age group of farmers eligible to enrol under the scheme is 21 years and above.
B. The insured amount is ₹ 5 lakhs.
C. The scheme is applicable to the farmers who have up to 10 acres of agricultural land.

Choose the correct answer :

(1) A and C only (2) A, B and C
(3) A and B only (4) B only

2018 లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఈ పథకం క్రింద నమోదు కావటానికి అర్హత, వ్యవసాయదారుల వయస్సు 21 సంవత్సరాలు మరియు అంత కంటే పైబడి ఉండాలి.
B. బీమా మొత్తం ₹ 5 లక్షలు.
C. 10 ఎకరాల వరకు వ్యవసాయ భూమిని కలిగి ఉన్న వ్యవసాయదారులకు ఈ పథకం వర్తిస్తుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు C మాత్రమే (2) A, B మరియు C
(3) A మరియు B మాత్రమే (4) B మాత్రమే

57. Which of the following statements related to area under different crops as percentage of gross sown area (in Vanakalam 2021–22) in Telangana (as per Telangana Socio Economic Outlook–2023) are true ?

A. The area under paddy was more than 40%.

B. The area under cotton was more than 30%.

C. The area under maize was more than 8%.

D. The area under soyabean was less than 3%.

Choose the correct answer :

(1) B and C only (2) A, C and D only

(3) A, B, C and D (4) A, B and D only

(తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం – 2023 ప్రకారం) తెలంగాణలో (2021–22 వానాకాలంలో) స్థూలంగా విత్తనాలు నాటిన విస్తీర్ణంలో వివిధ పంటల క్రింద ఉన్న విస్తీర్ణం శాతానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. వరి పంట క్రింద ఉన్న విస్తీర్ణం 40% కంటే ఎక్కువగా ఉంది.

B. పత్తి పంట క్రింద ఉన్న విస్తీర్ణం 30% కంటే ఎక్కువగా ఉంది.

C. మొక్కజొన్న పంట క్రింద ఉన్న విస్తీర్ణం 8% కంటే ఎక్కువగా ఉంది.

D. సోయా చిక్కుడు పంట క్రింద ఉన్న విస్తీర్ణం 3% కంటే తక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే (2) A, C మరియు D మాత్రమే

(3) A, B, C మరియు D (4) A, B మరియు D మాత్రమే

58. Which of the following statements is/are true in relation to Rythu Bandhu scheme in Telangana ?

A. Rythu Bandhu (Investment Support) scheme was launched in the year 2019.

B. Under this scheme, initially an amount of ₹ 12,000 per acre, per year was given to owners of lands.

Choose the correct answer :

(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B

తెలంగాణలో రైతు బంధు పథకానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. రైతు బంధు (పెట్టుబడి మద్దతు) పథకం 2019 సంవత్సరంలో ప్రారంభించబడింది.

B. ఈ పథకం క్రింద, ప్రారంభంలో భూమి యజమానులకు ప్రతి ఎకరాకు, ప్రతి సంవత్సరం ₹ 12,000 ఇవ్వటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

59. As per the All India Report on Agricultural Census 2015–16, which of the following statements are true in relation to irrigated area in 2015–16 in Telangana ?

A. The gross irrigated area was around 19·59 lakh hectares.

B. The gross unirrigated area was more than the gross irrigated area.

C. The net irrigated area was more than 75% of the gross irrigated area.

D. The net irrigated area was more than the gross unirrigated area.

Choose the correct answer :

(1) A, B and C only (2) B, C and D only

(3) A, C and D only (4) B and D only

2015–16 వ్యవసాయ లెక్కలకు సంబంధించిన ఆల్ ఇండియా నివేదిక ప్రకారం, 2015–16 లో తెలంగాణలో సాగు విస్తీర్ణానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. స్థూల సాగు విస్తీర్ణం సుమారు 19·59 లక్షల హెక్టార్లుగా ఉంది.

B. స్థూలంగా సాగులో లేని విస్తీర్ణం, స్థూల సాగు విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంది.

C. నికర సాగు విస్తీర్ణం, స్థూల సాగు విస్తీర్ణంలో 75% కంటే ఎక్కువగా ఉంది.

D. నికర సాగు విస్తీర్ణం, స్థూలంగా సాగులో లేని విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు C మాత్రమే (2) B, C మరియు D మాత్రమే

(3) A, C మరియు D మాత్రమే (4) B మరియు D మాత్రమే

R

60. Consider the following Assertion (A) and Reason (R) (as per Telangana Socio Economic Outlook – 2023) :

*Assertion (A) :* The total growth rate of gross state value added of agriculture sector in Telangana (at current prices) in 2022–23 (provisional advance estimate) was 16 percent.

*Reason (R) :* The total growth rate of gross state value added of agriculture sector in Telangana (at current prices) in 2021–22 (provisional estimate) was more than 9 percent.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).
(2) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).
(3) (A) is false, but (R) is true.
(4) (A) is true, but (R) is false.

(తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం – 2023 ప్రకారం), క్రింది ధృవీకరణ (A) మరియు కారణాన్ని (R) పరిగణించుము :

*ధృవీకరణ (A) :* 2022–23 (తాత్కాలిక ముందస్తు అంచనా) లో తెలంగాణలో వ్యవసాయ రంగం యొక్క స్థూల రాష్ట్ర విలువ మదింపు యొక్క (ప్రస్తుత ధరలలో) మొత్తం వృద్ధి రేటు 16 శాతంగా ఉంది.

*కారణం (R) :* 2021–22 లో (తాత్కాలిక అంచనా) తెలంగాణ వ్యవసాయ రంగం యొక్క స్థూల రాష్ట్ర విలువ మదింపు యొక్క (ప్రస్తుత ధరలలో) మొత్తం వృద్ధి రేటు 9 శాతం కంటే ఎక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) (A) మరియు (R) రెండూ ఒప్పు, కాని (A) కు (R) సరియైన వివరణ కాదు.
(2) (A) మరియు (R) రెండూ ఒప్పు మరియు (A) కు (R) సరియైన వివరణ.
(3) (A) తప్పు, కాని (R) ఒప్పు.
(4) (A) ఒప్పు, కాని (R) తప్పు.

61. Arrange the following years in ascending order based on the contribution of agriculture sector (as percentage) to gross state value added (GSVA) of Telangana at current prices in each of the given years, as per Telangana Socio Economic Outlook – 2023 :

A. 2019–20 (Second Revised Estimate)
B. 2020–21 (First Revised Estimate)
C. 2021–22 (Provisional Estimate)
D. 2022–23 (Provisional Advance Estimate)

Choose the correct answer :

(1) A, D, C, B (2) B, C, D, A (3) A, B, C, D (4) A, C, B, D

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం – 2023 ప్రకారం, క్రింది సంవత్సరాలలో ప్రస్తుత ధరలలో తెలంగాణ స్థూల రాష్ట్ర విలువ మదింపు (GSVA) లో వ్యవసాయ రంగం వాటా (శాతంలో) ఆధారంగా క్రింది సంవత్సరాలను ఆరోహణా క్రమంలో అమర్చుము :

A. 2019–20 (రెండవ సవరించిన అంచనా)
B. 2020–21 (మొదటి సవరించిన అంచనా)
C. 2021–22 (తాత్కాలిక అంచనా)
D. 2022–23 (తాత్కాలిక ముందస్తు అంచనా)

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, D, C, B (2) B, C, D, A (3) A, B, C, D (4) A, C, B, D

62. Which of the following pairs related to size class of land holdings (acres) and the percentage of each size class of land holding in total land holdings in Telangana in 2015–16 (as per the data provided in Telangana State Statistical Abstract – 2022), are correctly matched ?

A. Marginal holdings : Around 69%
B. Small holdings : Around 24%
C. Medium holdings : Around 7%
D. Large holdings : Less than 1%

Choose the correct pairs :

(1) A, B and D only
(2) A, B and C only
(3) B and D only
(4) C and D only

(తెలంగాణ రాష్ట్ర స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ – 2022 లో ఇవ్వబడిన దత్తాంశం ప్రకారం) 2015–16 లో తెలంగాణలో భూకమతాల తరగతి (ఎకరాలలో) మరియు మొత్తం భూకమతాలలో ప్రతి భూకమతం తరగతి శాతానికి సంబంధించిన క్రింది జతలలో ఏవి సరిగా జతచేయబడినాయి ?

A. ఉపాంత కమతాలు : సుమారు 69%
B. చిన్న కమతాలు : సుమారు 24%
C. మధ్యరకం కమతాలు : సుమారు 7%
D. పెద్ద కమతాలు : 1% కంటే తక్కువ

సరైన జతలను ఎంపిక చేయుము :

(1) A, B మరియు D మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) B మరియు D మాత్రమే
(4) C మరియు D మాత్రమే

63. Which of the following statements is/are true in relation to Information Technology / Information Technology Enabled Services (IT/ITES) initiatives of Telangana Government ?
A. Through the growth in dispersion (GRID) policy, the government provides special incentives to the companies that expand or set up their units within the western part of Hyderabad.
B. The Government of Telangana released its second Information and Communication Technology (ICT) Policy in 2021 to provide various incentives to IT/ITES industry.
Choose the correct answer :
(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమాచార సాంకేతికత / సమాచార సాంకేతికత ఆధారిత సేవల (IT/ITES) కార్యకలాపాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. వృద్ధి విస్తృతి (dispersion) విధానం (GRID policy) ద్వారా, హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలో విస్తరించే లేదా ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తుంది.
B. సమాచార సాంకేతికత/సమాచార సాంకేతికత ఆధారిత సేవల పరిశ్రమకు వివిధ ప్రోత్సాహకాలు అందించటానికి తెలంగాణ ప్రభుత్వం రెండవ సమాచార మరియు కమ్యూనికేషన్ సాంకేతికత (ICT) విధానాన్ని 2021 లో విడుదల చేసింది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

64. Which of the following statements are true in relation to tourism circuits in Telangana ?
A. Bogatha Waterfalls are a part of tribal circuit.
B. Akka Mahadevi Caves are a part of heritage circuit.
C. Somasila Reservoir is a part of eco-tourism circuit.
D. Mallur is a part of green tourism circuit.
Choose the correct answer :
(1) B, C and D only (2) A and D only
(3) A, B, C and D (4) A and C only
తెలంగాణలో పర్యాటక ప్రదేశాలకు (circuits) సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?
A. బొగత జలపాతాలు గిరిజన ప్రదేశం (circuit) లో ఒక భాగం.
B. అక్క మహదేవి గుహలు వారసత్వ ప్రదేశం (circuit) లో ఒక భాగం.
C. సోమశిల జలాశయం పర్యావరణ-పర్యాటక ప్రదేశంలో (circuit) ఒక భాగం.
D. మల్లూర్ హరిత పర్యాటక ప్రదేశం (circuit) లో ఒక భాగం.
సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :
(1) B, C మరియు D మాత్రమే (2) A మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D (4) A మరియు C మాత్రమే

65. Which of the following statements is/are true in relation to the share (%) of secondary sector in gross state value added (GSVA) of Telangana (as per Telangana Economy, Provisional Estimates – 2023, Government of Telangana) ?
A. The share of secondary sector in GSVA of Telangana was less than 20% (at current prices) in 2022–23 (provisional estimates).
B. The share of secondary sector in GSVA of Telangana (at current prices) in 2021–22 (first revised estimate) was less than its share in GSVA (at current prices) of Telangana in 2018–19.
Choose the correct answer :
(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B
(తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, తాత్కాలిక అంచనాలు – 2023, తెలంగాణ ప్రభుత్వం ప్రకారం) తెలంగాణ రాష్ట్రం యొక్క స్థూల రాష్ట్ర విలువ (GSVA) మదింపులో ద్వితీయ రంగం యొక్క వాటా (%) కు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది /ఏవి ఒప్పు ?
A. 2022–23 లో (తాత్కాలిక అంచనాలు) తెలంగాణ రాష్ట్రం యొక్క స్థూల రాష్ట్ర విలువ మదింపులో ద్వితీయ రంగం వాటా 20% (ప్రస్తుత ధరలలో) కంటే తక్కువగా ఉంది.
B. 2021–22 లో (మొదటి సవరించిన అంచనాలు) తెలంగాణ రాష్ట్రం యొక్క స్థూల రాష్ట్ర విలువ మదింపు (ప్రస్తుత ధరలలో) లో ద్వితీయ రంగం వాటా, 2018–19 లో తెలంగాణ రాష్ట్ర యొక్క స్థూల విలువ మదింపు (ప్రస్తుత ధరలలో) లో ద్వితీయ రంగం వాటా కంటే తక్కువగా ఉంది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

66. Arrange the following schemes implemented by the Telangana Government in chronological order as per their launching months and years :

A. Dharani Portal
B. Telangana Fiber Grid
C. TS-bPASS
D. Mahatma Jyotiba Phule Telangana Backward Classes Welfare Residential Educational Institutions Society
E. Women Entrepreneurs Hub

Choose the correct answer :

(1) D, E, A, C, B (2) B, D, E, C, A (3) C, B, D, E, A (4) D, B, E, A, C

తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన క్రింది పథకాలను వాటిని ప్రారంభించిన నెలలు, సంవత్సరాల ప్రకారం కాలక్రమానుసారంగా అమర్చండి :

A. ధరణి పోర్టల్
B. తెలంగాణ ఫైబర్ గ్రిడ్
C. టిఎస్-బిపాస్ (TS-bPASS)
D. మహాత్మ జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ
E. మహిళా ఉద్యమదారుల హబ్

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) D, E, A, C, B (2) B, D, E, C, A (3) C, B, D, E, A (4) D, B, E, A, C

67. Which of the following statements are true in relation to power sector in Telangana in 2021–22 (as per Telangana Socio Economic Outlook – 2023) ?

A. The installed capacity of power in Telangana was around eighteen thousand megawatt (MW).
B. In the total installed capacity of power, the thermal energy share was more than 50%.
C. The nuclear energy installed capacity accounts for about 1% of total installed capacity of power.
D. The per capita availability of power was more than three thousand kilowatt hours (kWh).

Choose the correct answer :

(1) A, B and C only (2) A and D only
(3) A, B, C and D (4) B, C and D only

2021–22 సంవత్సరంలో తెలంగాణ విద్యుత్ రంగానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు (తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం – 2023 ప్రకారం) ?

A. తెలంగాణలో విద్యుత్ స్థాపిత సామర్థ్యం సుమారుగా పద్దెనిమిది వేల మెగావాట్‌గా (MW) ఉంది.
B. మొత్తం విద్యుత్ స్థాపిత సామర్థ్యంలో, థర్మల్ ఎనర్జీ వాటా 50% కంటే ఎక్కువగా ఉంది.
C. మొత్తం విద్యుత్ స్థాపిత సామర్థ్యంలో, అణువిద్యుత్ (nuclear energy) స్థాపిత సామర్థ్యం వాటా సుమారు 1% గా ఉంది.
D. తలసరి విద్యుత్ లభ్యత మూడు వేల కిలోవాట్ గంటల (kWh) కంటే ఎక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు C మాత్రమే (2) A మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D (4) B, C మరియు D మాత్రమే

68. Arrange the following in chronological order based on year of launching/setting up of these schemes/academies in Telangana :

A. Amma Vodi Scheme
B. Scheme for Adolescent Girls
C. Tholi Mettu / First Step Scheme
D. Telangana Academy for Skill and Knowledge (TASK)

Choose the correct answer :

(1) B, A, C, D (2) D, B, A, C (3) B, D, A, C (4) A, D, C, B

తెలంగాణలో క్రింది పథకాల/అకాడమీల ప్రారంభం/ఏర్పాటు చేసిన సంవత్సరం ఆధారంగా వాటిని కాలక్రమానుసారంగా అమర్చుము :

A. అమ్మ ఒడి పథకం
B. కౌమార దశలో ఉన్న బాలికల కొరకు పథకం
C. తొలి మెట్టు/మొదటి అడుగు పథకం
D. నైపుణ్యం మరియు జ్ఞానం కొరకు తెలంగాణ అకాడమి (TASK)

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, A, C, D (2) D, B, A, C (3) B, D, A, C (4) A, D, C, B

69. The total principal + interest burden (within budget) of Telangana state in 2014–15 was around (as per Telangana State Finances – White Paper, Finance Department, Government of Telangana) :

(1) ₹ 4 thousand crores
(2) ₹ 13 thousand crores
(3) ₹ 10 thousand crores
(4) ₹ 7 thousand crores

2014–15 లో తెలంగాణ రాష్ట్ర మొత్తం అసలు + వడ్డీ భారం (బడ్జెట్ లోపల) దాదాపు (తెలంగాణ రాష్ట్ర విత్తాలు – శ్వేత పత్రం, విత్త విభాగం, తెలంగాణ ప్రభుత్వం ప్రకారం) :

(1) ₹ 4 వేల కోట్లు
(2) ₹ 13 వేల కోట్లు
(3) ₹ 10 వేల కోట్లు
(4) ₹ 7 వేల కోట్లు

70. Which of the following is/are correct with regard to Telangana's industry and service sectors in 2022–23 Provisional Estimates (as per Telangana Economy, Government of Telangana, Provisional Estimates, 2023) ?

*Assertion (A) :* Industry and service sectors in Telangana together accounted for around 80% of gross state value added (at current prices).

*Reason (R) :* Manufacturing (a sub-sector of industry) alone accounted for more than 10% of gross state value added (at current prices) in Telangana.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).
(2) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).
(3) (A) is false, but (R) is true.
(4) (A) is true, but (R) is false.

(తెలంగాణ ఎకానమీ, తెలంగాణ ప్రభుత్వం, 2023 తాత్కాలిక అంచనాల ప్రకారం), 2022–23 తాత్కాలిక అంచనాలలో తెలంగాణ పరిశ్రమల మరియు సేవా రంగాలకు సంబంధించి క్రింది వాటిలో ఏది/ఏవి ఒప్పు ?

*ధ్రువీకరణ (A) :* తెలంగాణ స్థూల రాష్ట్ర విలువ మదింపులో (ప్రస్తుత ధరలలో) సుమారు 80% పరిశ్రమ మరియు సేవా రంగాల ద్వారా వచ్చింది.

*కారణం (R) :* తెలంగాణ స్థూల రాష్ట్ర విలువ మదింపు (ప్రస్తుత ధరలలో) లో 10% కంటే ఎక్కువగా ఒక్క తయారీ రంగం (పరిశ్రమ యొక్క ఉపరంగం) నుండే వచ్చింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

(1) (A) మరియు (R) రెండూ ఒప్పు, కాని (A) కు (R) సరియైన వివరణ కాదు.
(2) (A) మరియు (R) రెండూ ఒప్పు మరియు (A) కు (R) సరియైన వివరణ.
(3) (A) తప్పు, కాని (R) ఒప్పు.
(4) (A) ఒప్పు, కాని (R) తప్పు.

71. As per Telangana Socio Economic Outlook–2023, Telangana's own tax revenue as a percentage (2018–21 average) of its gross state domestic product (GSDP) was :

(1) Less than one-tenth of GSDP
(2) One-fourth of GSDP
(3) One-fifth of GSDP
(4) More than one-third of GSDP

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం– 2023 ప్రకారం, తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో (GSDP) తన సొంత పన్ను రాబడి శాతం (2018–21 సగటు) :

(1) స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో 1/10 వ వంతు కంటే తక్కువ
(2) స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో 1/4 వ వంతు
(3) స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో 1/5 వ వంతు
(4) స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తిలో 1/3 వ వంతు కంటే ఎక్కువ

72. Which of the following statements are true in relation to marginal holdings in Telangana for the year 2010–11 ?

A. In Adilabad district, marginal holdings accounted for around 50% of total holdings.
B. The proportion of marginal holdings in total holdings in Medak district was around 60%.
C. With respect to more than half of the districts (excluding Hyderabad), the marginal holdings constituted more than 50% of total holdings.
D. For Telangana as a whole, marginal holdings accounted for more than 60% of total holdings.

Choose the correct answer :

(1) B and C only (2) A, C and D only
(3) A, B, C and D (4) A and D only

2010–11 సంవత్సరానికి గాను తెలంగాణలోని ఉపాంత కమతాలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. ఆదిలాబాద్ జిల్లాలో, మొత్తం కమతాలలో ఉపాంత కమతాలు సుమారు 50% గా ఉన్నాయి.
B. మెదక్ జిల్లాలో, మొత్తం కమతాలలో ఉపాంత కమతాల అనుపాతం సుమారు 60% గా ఉంది.
C. సగం కంటే ఎక్కువ జిల్లాలకు సంబంధించి (హైదరాబాద్ మినహాయించి) మొత్తం కమతాలలో ఉపాంత కమతాలు 50% కంటే ఎక్కువగా ఉన్నాయి.
D. తెలంగాణ మొత్తం మీద, మొత్తం కమతాలలో ఉపాంత కమతాలు 60% కంటే ఎక్కువగా ఉన్నాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు C మాత్రమే (2) A, C మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D (4) A మరియు D మాత్రమే

73. Arrange the following in ascending order based on the area under use as percentage of total geographical area of Telangana in 2013–14 :

A. Forest land B. Land put to non-agricultural uses
C. Barren and uncultivable land D. Current fallow land

Choose the correct answer :

(1) C, A, B, D (2) A, B, C, D (3) C, B, D, A (4) B, A, D, C

2013–14 లో తెలంగాణ యొక్క మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో క్రింది వాటిని ఉపయోగం క్రింద ఉన్న విస్తీర్ణం శాతం ఆధారంగా ఆరోహణా క్రమంలో అమర్చుము :

A. అటవీ భూమి B. వ్యవసాయేతర ఉపయోగాల క్రింద ఉన్న భూమి
C. బంజరు మరియు వ్యవసాయ యోగ్యం కాని భూమి D. ప్రస్తుత బీడు భూమి

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) C, A, B, D (2) A, B, C, D (3) C, B, D, A (4) B, A, D, C

74. Which of the following statements are true in relation to the structural composition of gross state domestic product (GSDP) (at constant prices) of Telangana prior to its formation as Telangana state ?

A. In the year 2000–01, the share of agriculture sector was less than 20 percent of GSDP.
B. In the year 2008–09, the share of agriculture in GSDP was less than 15%.
C. In 2003–04, the share of industrial sector in GSDP was more than 25%.
D. During 2002–03 to 2009–10, the services sector share in GSDP was more than 50%.

Choose the correct answer :

(1) B, C and D only (2) C and D only
(3) A and C only (4) A and D only

తెలంగాణ రాష్ట్రంగా అవతరించటానికి ముందు, తెలంగాణ యొక్క స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (స్థిర ధరలలో) నిర్మాణాత్మక కూర్పుకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. 2000–01 సంవత్సరంలో, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 20 శాతం కంటే తక్కువగా ఉంది.
B. 2008–09 సంవత్సరంలో, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 15 శాతం కంటే తక్కువగా ఉంది.
C. 2003–04 సంవత్సరంలో, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో పారిశ్రామిక రంగం వాటా 25 శాతం కంటే ఎక్కువగా ఉంది.
D. 2002–03 నుండి 2009–10 కాలంలో, స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో సేవా రంగం వాటా 50 శాతం కంటే ఎక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, C మరియు D మాత్రమే (2) C మరియు D మాత్రమే
(3) A మరియు C మాత్రమే (4) A మరియు D మాత్రమే

75. Consider the following Assertion (A) and Reason (R) :

*Assertion (A) :* Giri Vikasam scheme in Telangana is aimed at providing irrigation facilities to the fallow and uncultivable agricultural lands of small and marginal scheduled tribe farmers.

*Reason (R) :* Giri Poshana scheme in Telangana is aimed at addressing the needs of scheduled tribe farmers for sustainable agricultural development.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).

(2) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

(3) (A) is false, but (R) is true.

(4) (A) is true, but (R) is false.

క్రింది ధృవీకరణ (A) మరియు కారణాన్ని (R) పరిగణించుము :

*ధృవీకరణ (A) :* తెలంగాణలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన చిన్న మరియు ఉపాంత వ్యవసాయదారుల బీడు మరియు సాగుకు యోగ్యం కాని వ్యవసాయ భూములకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఉద్దేశించినదే గిరి వికాసం పథకం.

*కారణం (R) :* తెలంగాణలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన వ్యవసాయ దారుల సుస్థిర వ్యవసాయ అభివృద్ధి అవసరాలను తీర్చటానికి ఉద్దేశించినదే గిరి పోషణ పథకం.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) (A) మరియు (R) రెండూ ఒప్పు, కాని (A) కు (R) సరియైన వివరణ కాదు.

(2) (A) మరియు (R) రెండూ ఒప్పు మరియు (A) కు (R) సరియైన వివరణ.

(3) (A) తప్పు, కాని (R) ఒప్పు.

(4) (A) ఒప్పు, కాని (R) తప్పు.

76. Match the following sectors/departments with proposed expenditure to these sectors/departments in vote on account budget for the financial year 2024–25 of Telangana state (as per Telangana state vote on account budget for the financial year 2024–25) :

| *Name of the Sector / Department* | *Proposed Expenditure (in ₹ crores)* |
|---|---|
| A. Information technology | I. 40,080 |
| B. Industries | II. 19,746 |
| C. Agriculture | III. 774 |
| D. Panchayat raj and rural development | IV. 2,543 |

Choose the correct answer :

(1) A-IV; B-I; C-II; D-III
(2) A-III; B-IV; C-I; D-II
(3) A-I; B-II; C-III; D-IV
(4) A-III; B-IV; C-II; D-I

క్రింది రంగాలను/విభాగాలను తెలంగాణ రాష్ట్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఆ రంగాలకు/విభాగాలకు చేసిన ప్రతిపాదిత వ్యయంతో జతపరచుము (2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తెలంగాణ రాష్ట్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం) :

| *రంగం/విభాగం పేరు* | *ప్రతిపాదిత వ్యయం (కోట్ల రూపాయలలో)* |
|---|---|
| A. సమాచార సాంకేతికత | I. 40,080 |
| B. పరిశ్రమలు | II. 19,746 |
| C. వ్యవసాయం | III. 774 |
| D. పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి | IV. 2,543 |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-IV; B-I; C-II; D-III
(2) A-III; B-IV; C-I; D-II
(3) A-I; B-II; C-III; D-IV
(4) A-III; B-IV; C-II; D-I

77. Which of the following statements are ***not*** true in relation to tax to Gross State Domestic Product (GSDP) ratio (% and 2018–21 average) in Telangana, as per Telangana Socio Economic Outlook – 2023 ?

A. Sales tax revenue to GSDP ratio was more than 3%.

B. State excise revenue to GSDP ratio was less than 2%.

C. Motor vehicle tax revenue to GSDP ratio was more than 4%.

D. State goods and services tax (SGST) revenue to GSDP ratio was more than 6%.

Choose the answer :

(1) B and D only
(2) A, B and C only
(3) B, C and D only
(4) A, C and D only

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం – 2023 ప్రకారం, తెలంగాణలో పన్నుకు మరియు స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) నిష్పత్తి (% మరియు 2018–21 సగటు) కి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు **కాదు** ?

A. అమ్మకపు పన్ను రాబడికి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తికి మధ్య నిష్పత్తి 3% కంటె ఎక్కువ.

B. రాష్ట్ర ఎక్సైజ్ రాబడికి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తికి మధ్య నిష్పత్తి 2% కంటె తక్కువ.

C. మోటారు వాహనాల పన్ను రాబడికి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తికి మధ్య నిష్పత్తి 4% కంటె ఎక్కువ.

D. రాష్ట్ర వస్తు సేవల పన్ను రాబడికి స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తికి మధ్య నిష్పత్తి 6% కంటె ఎక్కువ.

సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మరియు D మాత్రమే
(2) A, B మరియు C మాత్రమే
(3) B, C మరియు D మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

78. Which of the following state taxes is ***not*** subsumed in goods and services tax (GST) ?

(1) Service tax
(2) State value added tax
(3) Taxes on advertisements
(4) Luxury tax

క్రింది రాష్ట్ర పన్నులలోదేనిని వస్తు సేవల పన్నులో (GST) కలిపివేయలేదు (not subsumed) ?

(1) సేవ పన్ను
(2) రాష్ట్ర విలువ మదింపు పన్ను
(3) ప్రకటనలపై పన్ను
(4) విలాస (luxury) పన్ను

79. Which of the following statements are true in relation to public expenditure in Telangana (2018–21 average) as per Telangana Socio Economic Outlook – 2023 ?

A. Development expenditure was 88% of total expenditure.

B. Non-development expenditure was around 22% of total expenditure.

C. Per capita development expenditure was less than thirty thousand crore rupees.

D. The revenue expenditure was more than 80% of total expenditure.

Choose the correct answer :

(1) A and B only
(2) B, C and D only
(3) A, B, C and D
(4) C and D only

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం – 2023 ప్రకారం, తెలంగాణలో ప్రభుత్వ వ్యయానికి (2018–21 సగటు) సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు ?

A. మొత్తం వ్యయంలో అభివృద్ధి వ్యయం 88% గా ఉంది.

B. మొత్తం వ్యయంలో అభివృద్ధేతర వ్యయం దాదాపు 22% గా ఉంది.

C. తలసరి అభివృద్ధి వ్యయం ముప్పై వేల కోట్ల రూపాయల కంటే తక్కువగా ఉంది.

D. మొత్తం వ్యయంలో రెవెన్యూ వ్యయం 80% కంటే ఎక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A మరియు B మాత్రమే
(2) B, C మరియు D మాత్రమే
(3) A, B, C మరియు D
(4) C మరియు D మాత్రమే

80. Which of the following statements is/are true in relation to the composition of expenditure in Telangana for 2024–25 as per the vote on account budget of Telangana for 2024–25 ?

A. The estimated revenue expenditure is more than two lakh crore rupees.

B. The estimated capital expenditure is less than thirty thousand crore rupees.

Choose the correct answer :

(1) B only
(2) A only
(3) Neither A nor B
(4) Both A and B

2024–25 తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం, 2024–25 కి సంబంధించి తెలంగాణలో ఖర్చుల కూర్పుకు సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. అంచనా వేయబడిన రెవెన్యూ వ్యయం రెండు లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ.

B. అంచనా వేయబడిన మూలధన వ్యయం ముప్పై వేల కోట్ల రూపాయల కంటే తక్కువ.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే
(2) A మాత్రమే
(3) A మరియు B రెండూ కావు
(4) A మరియు B రెండూ

81. Which of the following statements is/are true in relation to Mahalakshmi scheme in Telangana ?

A. This scheme was launched by the Telangana Government in January 2024.

B. Women can travel in all state-run buses at free of cost.

Choose the correct answer :

(1) B only
(2) A only
(3) Neither A nor B
(4) Both A and B

తెలంగాణలో మహాలక్ష్మి పథకానికి సంబంధించి కింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. ఈ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం జనవరి 2024 లో ప్రారంభించింది.

B. అన్ని ప్రభుత్వ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే
(2) A మాత్రమే
(3) A మరియు B రెండూ కావు
(4) A మరియు B రెండూ

82. Which of the following statements is correct with regard to the Aasara Pension Scheme of Telangana Government ?

(1) With effect from July 2023, the amount was enhanced to ₹ 4,016 for disabled persons.
(2) It was introduced in 2014 in Karimnagar district.
(3) Toddy tappers were paid @ ₹ 3,016 from 2020–21.
(4) The amount was enhanced in 2020–21 to ₹ 2,516 for beedi workers.

తెలంగాణ ప్రభుత్వ ఆసరా పెన్షన్ పథకానికి సంబంధించి క్రింది వాటిలో సరైన వ్యాఖ్య ఏది ?

(1) జులై 2023 నుండి పెన్షన్ మొత్తాన్ని వికలాంగులకు ₹ 4,016 కు పెంచారు.
(2) ఈ పథకాన్ని కరీంనగర్ జిల్లాలో 2014లో ప్రారంభించారు.
(3) 2020–21 నుండి కల్లుగీత కార్మికులకు ₹ 3,016 చొప్పున చెల్లించారు.
(4) 2020–21 లో పెన్షన్ మొత్తాన్ని బీడీ కార్మికులకు ₹ 2,516 కు పెంచారు.

83. Which of the following statements is/are true in relation to Telangana economy ?
A. For the year 2013–14, the growth rate of gross state domestic product (GSDP) at constant (2004–05) prices was around 5·55% (provisional estimates).
B. For the year 2013–14 (provisional estimates), services sector registered more than 7% growth rate.
Choose the correct answer :
(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B
తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. 2013–14 సంవత్సరానికి గాను, స్థిర ధరలలో (2004–05) స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) వృద్ధి రేటు సుమారు 5·55% (తాత్కాలిక అంచనాలు) గా ఉంది.
B. 2013–14 సంవత్సరానికి గాను, (తాత్కాలిక అంచనాలు) సేవా రంగం 7% కంటే ఎక్కువ వృద్ధి రేటును నమోదు చేసింది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

84. Based on per capita district domestic product (at constant 2004–05 prices) for the year 2012–13, which of the following districts in Telangana was identified as one of the poorest districts ?
(1) Medak (2) Karimnagar (3) Rangareddy (4) Nizamabad
2012–13 సంవత్సరానికి సంబంధించి (2004–05 స్థిర ధరలలో) తలసరి జిల్లా దేశీయోత్పత్తి ఆధారంగా తెలంగాణలోని క్రింది జిల్లాలలో ఏ జిల్లాను అతి పేద జిల్లాలలో ఒకటిగా గుర్తించటం జరిగింది ?
(1) మెదక్ (2) కరీంనగర్ (3) రంగారెడ్డి (4) నిజామాబాద్

85. The Human Development Index (HDI) value and rank of Telangana among the states in India in 2011–12 were respectively :
(1) 0·51 and 10 (2) 0·62 and 3 (3) 0·56 and 11 (4) 0·45 and 13
2011–12 లో భారతదేశంలోని రాష్ట్రాలలో తెలంగాణ యొక్క మానవ అభివృద్ధి సూచిక (HDI) విలువ మరియు ర్యాంక్ వరుసగా :
(1) 0·51 మరియు 10 (2) 0·62 మరియు 3 (3) 0·56 మరియు 11 (4) 0·45 మరియు 13

86. On the recommendation of which of the following was the Linguistic Provinces Commission (known as 'Dar Commission') appointed ?
(1) Both Houses of the Parliament
(2) States Reorganisation Committee
(3) Standing Committee of the Parliament
(4) Drafting Committee of the Constituent Assembly
క్రింది వాటిలో దేని సిఫారస్ ల ఆధారంగా, భాషా ప్రయుక్త కమిషన్ (దర్ కమిషన్ అని అంటారు) ను నియమించటం జరిగింది ?
(1) పార్లమెంటులోని రెండు సభలు
(2) రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిటీ
(3) పార్లమెంటు స్టాండింగ్ కమిటీ
(4) రాజ్యాంగ పరిషత్ (Constituent Assembly) రచనా కమిటీ

87. Which of the following statements is/are true in relation to per capita income of Telangana ?
A. The per capita income of Telangana at current prices has shown an increasing trend during the period 2004–05 to 2013–14.
B. The per capita income of Telangana at constant prices (2004–05 prices) in 2013–14 was more than fifty-five thousand rupees.
Choose the correct answer :
(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B
తెలంగాణ తలసరి ఆదాయానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?
A. 2004–05 నుండి 2013–14 మధ్య కాలంలో ప్రస్తుత ధరలలో తెలంగాణ తలసరి ఆదాయం పెరిగే ధోరణిని తెలియజేస్తుంది.
B. 2013–14 లో తెలంగాణ తలసరి ఆదాయం స్థిర ధరలో (2004–05 ధరలలో) యాభై ఐదు వేల రూపాయల కంటే ఎక్కువగా ఉంది.
సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :
(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

88. Which of the following statements is/are true in relation to the population of Telangana state ?

A. As per the Telangana State Statistical Abstract–2022, the population of Telangana in the year 2031 would be more than five crores.

B. As per the population census 2011, during 2001–2011, the absolute increase in Telangana state's population was less than fifty lakhs.

Choose the correct answer :

(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B

తెలంగాణ రాష్ట్ర జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. తెలంగాణ రాష్ట్ర స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్–2022 ప్రకారం, 2031 వ సంవత్సరంలో తెలంగాణ యొక్క జనాభా ఐదు కోట్ల కంటే ఎక్కువగా ఉంటుంది.

B. 2011 జనాభా లెక్కల ప్రకారం, 2001–2011 కాలంలో, తెలంగాణ రాష్ట్ర జనాభా నిరపేక్ష పెరుగుదల యాభై లక్షల కంటే తక్కువగా ఉంది.

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

89. As per National Family Health Survey–5, the percentage of women (between the age 15 – 49 years) who were literate in 2019–20 in Telangana was around :

(1) Two-third (2) Three-fourth (3) Four-fifth (4) Three-fifth

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 ప్రకారం, 2019–20 లో తెలంగాణలో మహిళల (15 – 49 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవారు) అక్షరాస్యతా శాతం సుమారుగా :

(1) 2/3 వ వంతు (2) 3/4 వ వంతు (3) 4/5 వ వంతు (4) 3/5 వ వంతు

90. As per National Family Health Survey–5, the Under-Five Mortality Rate (U5MR) in urban areas in Telangana was :

(1) Less than one-fifth
(2) Nearly one-fourth
(3) More than the infant mortality rate (IMR) of Telangana state as a whole
(4) More than the infant mortality rate (IMR) of rural areas

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 ప్రకారం, తెలంగాణలోని పట్టణ ప్రాంతాలలో ఐదు సంవత్సరాల (U5MR) కంటే తక్కువ వయస్సు వారిలో మరణాల రేటు :

(1) 1/5 వ వంతు కంటే తక్కువ
(2) సుమారుగా 1/4 వ వంతు
(3) తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద శిశు మరణాల రేటు (IMR) కంటే ఎక్కువ
(4) గ్రామీణ ప్రాంతాలలోని శిశు మరణాల రేటు (IMR) కంటే ఎక్కువ

91. Which of the following statements is/are true in relation to the population of Telangana state as per the National Family Health Survey–4 ?

A. Population above 15 years of age was around two-third of the total population of Telangana state.

B. Population below 15 years of age was nearly one-fourth of the total population of Telangana state.

Choose the correct answer :

(1) B only (2) A only (3) Neither A nor B (4) Both A and B

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–4 ప్రకారం, తెలంగాణ రాష్ట్ర జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు ?

A. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలిగిన జనాభా సుమారు 2/3 వ వంతు ఉన్నారు.

B. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాలో 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగిన జనాభా సుమారు 1/4 వ వంతు ఉన్నారు.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B మాత్రమే (2) A మాత్రమే (3) A మరియు B రెండూ కావు (4) A మరియు B రెండూ

92. As per Census 2011, in which of the following districts in Telangana was the population sex ratio more in rural areas than in urban areas ?

(1) Nalgonda (2) Khammam (3) Mahabubabad (4) Adilabad

2011 జనాభా లెక్కల ప్రకారం, తెలంగాణలోని క్రింది ఏ జిల్లాలలో జనాభా లింగ నిష్పత్తి పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఉంది ?

(1) నల్గొండ (2) ఖమ్మం (3) మహబూబాబాద్ (4) ఆదిలాబాద్

93. Match the following classes of land with the extent of standard holding in Telangana as per Telangana Land Reforms (Ceiling on Agricultural Holdings) Act, 1973 :

| *Class of Land (Per Annum)* | *Extent of Standard Holding (In Acres)* |
|---|---|
| A. Double crop wet land (Class-A) | I. 20 |
| B. Wet land other than double crop (Class-C) | II. 40 |
| C. Wet land other than double crop (Class-H) | III. 10 |
| D. Double crop wet land (Class-D) | IV. 15 |

Choose the correct answer :

(1) A-III; B-I; C-II; D-IV (2) A-I; B-IV; C-II; D-III

(3) A-II; B-I; C-IV; D-III (4) A-III; B-II; C-I; D-IV

తెలంగాణ భూసంస్కరణల (వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి) చట్టం, 1973 ప్రకారం తెలంగాణలో క్రింది భూమి తరగతిని ప్రామాణిక కమతం విస్తీర్ణంతో జతపరచుము :

| *భూమి తరగతి (సంవత్సరానికి)* | *ప్రామాణిక కమతం విస్తీర్ణం (ఎకరాలలో)* |
|---|---|
| A. రెండు పంటలు పండే తరి భూమి (తరగతి-A) | I. 20 |
| B. రెండు పంటలు పండే భూమికాని తరి భూమి (తరగతి-C) | II. 40 |
| C. రెండు పంటలు పండే భూమికాని తరి భూమి (తరగతి-H) | III. 10 |
| D. రెండు పంటలు పండే తరి భూమి (తరగతి-D) | IV. 15 |

సరైన సమాధానాన్ని ఎంచుకొనుము :

(1) A-III; B-I; C-II; D-IV (2) A-I; B-IV; C-II; D-III

(3) A-II; B-I; C-IV; D-III (4) A-III; B-II; C-I; D-IV

94. Consider the following Assertion (A) and Reason (R) :

*Assertion (A) :* Vasishta Bhargava Committee was appointed to look into the spending of surplus funds in accordance with the agreements between the representatives of Andhra and Telangana regions.

*Reason (R) :* Kumar Lalit Committee was appointed to assess the Telangana surplus funds.

Choose the correct answer :

(1) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A).

(2) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A).

(3) (A) is false, but (R) is true.

(4) (A) is true, but (R) is false.

క్రింది ధృవీకరణ (A) మరియు కారణాన్ని (R) గమనించండి :

*ధృవీకరణ (A) :* ఆంధ్ర మరియు తెలంగాణ ప్రాంత ప్రతినిధుల మధ్య జరిగిన ఒప్పందాల ప్రకారం మిగులు నిధులు ఖర్చుపెట్టటం పరిశీలించటానికి వశిష్ఠ భార్గవ కమిటీని నియమించటం జరిగింది.

*కారణం (R) :* తెలంగాణ మిగులు నిధులను అంచనా వేయటానికి కుమార్ లలిత్ కమిటీని నియమించటం జరిగింది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) (A) మరియు (R) రెండూ ఒప్పు, కాని (A) కు (R) సరియైన వివరణ కాదు.

(2) (A) మరియు (R) రెండూ ఒప్పు మరియు (A) కు (R) సరియైన వివరణ.

(3) (A) తప్పు, కాని (R) ఒప్పు.

(4) (A) ఒప్పు, కాని (R) తప్పు.

95. Arrange the following decades in ascending order based on decadal growth rate (%) of population of Telangana :

A. 2001 – 2011 B. 1991 – 2001 C. 1981 – 1991 D. 1971 – 1981

Choose the correct answer :

(1) B, A, C, D (2) C, B, D, A (3) A, C, B, D (4) A, B, D, C

తెలంగాణ జనాభా యొక్క దశాబ్ద వృద్ధి రేటు (%) ఆధారంగా క్రింది దశాబ్దాలను ఆరోహణా క్రమంలో అమర్చుము :

A. 2001 – 2011 B. 1991 – 2001 C. 1981 – 1991 D. 1971 – 1981

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) B, A, C, D (2) C, B, D, A (3) A, C, B, D (4) A, B, D, C

96. Which of the following statements are true in relation to the age structure of the total population of Telangana (as per the Telangana State Statistical Abstract – 2022) ?

A. The population in the age group of 10 – 14 years was around 28·3 lakhs in the year 2021.

B. The population in the age group of 20 – 24 years in the year 2026 would be around 25·4 lakhs.

C. The population in the age group of 40 – 44 years in the year 2031 would be around 32·61 lakhs.

D. The population in the age group of 55 – 59 years in the year 2036 would be 27·8 lakhs.

Choose the correct answer :

(1) A, B and C only (2) C and D only

(3) A and C only (4) B and D only

తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభా యొక్క వయస్సు కూర్పుకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు (తెలంగాణ రాష్ట్ర స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ – 2022 ప్రకారం) ?

A. 2021 సంవత్సరంలో 10 – 14 సంవత్సరాల వయస్సు కలిగిన జనాభా సుమారు 28·3 లక్షలుగా ఉంది.

B. 2026 సంవత్సరంలో 20 – 24 సంవత్సరాల వయస్సు కలిగిన జనాభా సుమారు 25·4 లక్షలుగా ఉంటుంది.

C. 2031 సంవత్సరంలో 40 – 44 సంవత్సరాల వయస్సు కలిగిన జనాభా 32·61 లక్షలుగా ఉంటుంది.

D. 2036 సంవత్సరంలో 55 – 59 సంవత్సరాల వయస్సు కలిగిన జనాభా 27·8 లక్షలుగా ఉంటుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయుము :

(1) A, B మరియు C మాత్రమే (2) C మరియు D మాత్రమే

(3) A మరియు C మాత్రమే (4) B మరియు D మాత్రమే

97. Which of the following statements are true in relation to the male and female population o Telangana (as per the Telangana State Statistical Abstract – 2022) ?

A. In the year 2016, the male population in the age group of 30 – 34 years was less than the femal population in the age group of 30 – 34 years.

B. In the year 2021, the male population in the age group of 80+ years was less than the femal population in the age group of 80+ years.

C. In the year 2031, the female population in the age group of 65 – 69 years would be more than th male population in the age group of 65 – 69 years.

D. By the year 2036, the sex ratio of children (0 – 4 years) would be favourable.

Choose the correct answer :

(1) A, B and C only (2) B and D only

(3) A and C only (4) A, C and D only

తెలంగాణ రాష్ట్ర పురుషుల మరియు మహిళల జనాభాకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు (తెలంగాణ రా స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ – 2022 ప్రకారం) ?

A. 2016 సంవత్సరంలో, 30 – 34 సంవత్సరాల వయస్సుగల పురుషుల జనాభా, 30 – 34 సంవత్సరాల వయస్సుగ మహిళల జనాభా కంటే తక్కువగా ఉంది.

